



19వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 పేజీలు 9


## కమ్యూనిటీ పోలీసింగ్' ద్వారా ప్రజలతో మమేకం

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**

**సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం**






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.సీపీ మాట్లాడుతూ, 2003లో స్థాపించిన సైబరాబాద్ కమిషనరేట్ వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతానికి సమర్థవంతమైన

మిగతా 2లో

## అడ్డగుట్టలో... ట్రాఫిక్ సంక్షోభం

- ప్రైవేట్ హాస్టళ్ల అరాచకం... ట్రాఫిక్ నరకంలో అడ్డగుట్ట కాలనీ
- హాస్టళ్ల మోతతో అడ్డగుట్ట స్థంభనం
- ప్రజలకు ఊపిరాడని ట్రాఫిక్
- అడ్డగుట్టలో ట్రాఫిక్ ఎమర్జెన్సీ -- కారణం ప్రైవేట్ హాస్టళ్లేనా?
- అడ్డగుట్ట ట్రాఫిక్ నరకం - బాధ్యులు ఎవరు?
- హాస్టళ్లతో కాలనీ కష్టాలు - నివాసితుల సహనం పరీక్ష
- పార్కింగ్ లేక రోడ్లపై వాహనాల మోత -- అడ్డగుట్టలో గందరగోళం
- పలుమార్లు...ఫిర్యాదులు పరిష్కారం శూన్యం - అడ్డగుట్ట వాసుల ఆవేదన



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీ రోజురోజుకు ట్రాఫిక్ ఒత్తిడికి కేంద్రబిందువుగా మారుతోంది. ముఖ్యంగా ఉదయం కార్యాలయ సమయాలు, సాయంత్రం పీక్ అవర్స్‌లో కాలనీ అంతర్గత రహదారులు వాహనాలతో నిండిపోతూ స్థానికుల రాకపోకలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.

**హాస్టళ్ల వద్ద పార్కింగ్ సమస్యతో మరింత గందరగోళం..** కాలనీలో నియంత్రణ లేకుండా పెరుగుతున్న ప్రైవేట్ హాస్టళ్ల వద్ద సరైన పార్కింగ్ సదుపాయాల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. రెండు చక్రాల వాహనాలు, క్యాబ్‌లు, డెలివరీ వాహనాలు రోడ్లపైనే నిలిపివేయడం ట్రాఫిక్ ప్రవాహాన్ని మందగింపజేస్తోంది. ఫలితంగా సన్నని వీధుల్లో వాహనాలు ఇరుక్కుపోయే పరిస్థితులు తరచూ కనిపిస్తున్నాయి.

**అత్యవసర సేవల యాక్సెస్‌పై భద్రతో తేందోళనలు...** స్థానికుల వాదన ప్రకారం, ట్రాఫిక్ రద్దీ కారణంగా అత్యవసర సేవల వాహనాలకు సైతం మార్గం కల్పించడం కష్టసాధ్యమవుతోంది. అంబులెన్స్‌లు, ఫైర్ సర్వీసెస్ వాహనాలు ఆలస్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఇది కేవలం ట్రాఫిక్ అసౌకర్యం కాదు, భద్రతా సమస్య కూడా," అని నివాసితులు పేర్కొంటున్నారు.

**రెసిడెన్షియల్ జోన్‌లో కమర్షియల్ వినియోగంపై ప్రశ్నలు ..** నివాస అవసరాల కోసం రూపుదిద్దుకున్న

మిగతా 2లో

## మాదాపూర్‌లో రూ. 2,200 కోట్ల విలువైన 11 ఎకరాల భూమిని కాపాడిన హైడ్రా



వివరాలు 2లో

## ఉద్యమకారులకోసం...మరో ఉద్యమం

### తెలంగాణ జాగృతి కవిత పిలుపు!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉద్యమకారుల ఆత్మ గౌరవసభ బాగ్లింపల్లి ఆర్టీసీ కళ్యాణ మండపం లో జరిగింది.ఉద్యమకారుల పలు సంఘాలు నేతలు ఖమ్మం కరీంనగర్ వివిధ జిల్లాల నుండి గ్రేటర్ హైదరాబాద్ నుండి ఉద్యంకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.ఉద్యమకారుల కోసం ఓ యాప్ ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవిష్కరించారు.ఈ యాప్ లో ఉద్యకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.వారికి జాగృతి ఐడి కార్డులు ఇస్తామన్నారు.హెల్త్ ఇన్సూరెన్స్ చేస్తామన్నారు.

మిగతా 2లో

## మాదాపూర్‌లో రూ. 2,200 కోట్ల విలువైన 11 ఎకరాల భూమిని కాపాడిన హైడ్రా



మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ మహానగరంలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాకోరులపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా మాదాపూర్ లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ.2,200 కోట్ల విలువైన 11 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, మొండికుంట చెరువు సమీపంలో ఆక్రమణలపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు రంగంలోకి దిగిన హైడ్రా ఈ మేరకు ఇవాళ భారీ ఆపరేషన్ నిర్వహించింది.ఇటీవల జూబ్లీహిల్స్ ప్రాంతంలో రూ.3 కోట్ల విలువైన పార్కు స్థలం స్వాధీనంతో పాటుగా అక్రమంగా నిర్మించిన భవనాన్ని హైడ్రా కూల్చి వేసిన విషయం తెలిసిందే. అలాగే మరో ఘటనలో.. హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సమీపంలోని ఖానామెట్ లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. అయితే తాజాగా మరోసారి హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. మాదాపూర్ లో ఈ భారీ ఆపరేషన్ నిర్వహించింది.ఈ ఆపరేషన్ లో భాగంగా వందలాది తాత్కాలిక షెడ్లు అలాగే 30 కు పైగా షాపులను అధికారులు తొలగించారు. మొండికుంట చెరువు పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు తొలగించి, 11 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. హైడ్రా రక్షించిన ఆస్తి విలువ సుమారు రూ. 2 వేల 200 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, మొండికుంట చెరువు సమీపంలో ఆక్రమణలపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు.

# కమ్యూనిటీ పోలీసింగ్' ద్వారా ప్రజలతో మమేకం

*మొదటిపేజీ తరువాయి...*

పోలీసింగ్ అందిస్తూ దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్, ఆధునిక సాంకేతిక వినియోగం, సైబర్ క్రైమ్ దర్యాప్తులు, ట్రాఫిక్ నిర్వహణలో సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.సైబర్ నేరాలు, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని పేర్కొన్న సీపీ, ప్రజల సహకారంతో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వలస కార్మికుల భద్రత, సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోలీస్ స్టేషన్లలో జాతీయ పతాక ఆవిష్కరణ తో పాటు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించిన వాహనదారులను గులాబీలు అందించి అభినందించారు.అభివృద్ధికి అండగా, భద్రతకు భరోసాగా సైబరాబాద్ కమిషనరేట్ ముందుకు సాగుతుందని సీపీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్-1 డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏ ఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని మియాపూర్‌లో ఏఐటియుసి,సిఐటియు నిరసన




మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా గురువారం మియాపూర్ సర్కిల్ అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొంగర కృష్ణ, చందు యాదవ్, సంజీవరెడ్డి దానయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న 29 కార్మిక చట్టాలు నాలుగు లేబర్ కోడ్ మార్చడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతుందని విమర్శించారు. ఈ నాలుగు లేబర్ కోడ్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండి, కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని అన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును పరిమితం చేయడం, ఎనిమిది గంటల పని విధానాన్ని 12--13 గంటలకు పెంచే అవకాశం కల్పించడం వంటి అంశాలు కార్మికులకు నష్టదాయకమని పేర్కొన్నారు. కావున ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మున్సిపల్ కార్మికులు జలమండలి బోర్డు కార్మికులు,విద్యుత్ కార్మికులు,ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సంజీవరెడ్డి మోహన్ రెడ్డి, శ్రీదేవి, జయ,నయీమ్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు పర్వతాలు రామకృష్ణ, చందు యాదవ్. శీను, రాములు, శేరిలింగంపల్లి సిఐటియు జోన్ కార్యదర్శి కొంగరి కృష్ణ జిల్లా నాయకులు మాణిక్యం శ్రీను పరమేష్ శాంతయ్య ఏఐటీయు దానయ్య నారాయణ సుల్తానా బేగం రైతు సంఘం నాయకులు తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కు తీసుకోవాలంటూ అబిడ్స్ గోషామహల్ సర్కిల్‌వద్ద కార్మికుల ధర్నా

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్: మూడు తరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి,వాటి స్థానంలో దోపిడి వర్గానికి ఉపయోగపడేలా,కార్మికులను బానిసలుగా మార్చేలా ఆర్.ఎస్.ఎస్.,బి.జె.పి. నత్రత్వంలోని ప్రధాని మోడి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలంటూ గురువారం అబిడ్స్ చౌరస్తాలోగల మున్సిపల్ కార్యాలయంవద్ద సి.ఐ.టి.యు.,టి.ఎన్.టి.యూ.సి. నేతలు పి. నాగేశ్వర్ అనిల్‌ల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. దేశ వ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.జె.పి. ప్రభుత్వం పూర్తిగా దోపిడి వర్గాల పక్షాలన పాలన సాగిస్తూ ఉన్నదాన్ని దానిలో భాగంగానే కార్మిక సంఘాలతో కనీసం చర్చించకుండానే 29 కార్మిక చట్టాలు/హక్కులను రద్దుచేసి కార్మికులను బానిసలుగా చేసేలా నాలుగు లేబర్




కోడ్‌లను తెచ్చిందని వారు విమర్శించారు. ఈ ధర్నాలో నేతలు పి. నాగేశ్వర్‌రావు, గోపాల్, సాయిలు,కిరణ్,వెంకటేష్, రేఖ,పద్మ,వసంత, లక్ష్మి,పర్వీన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద దరఖాస్తులకు ఆహ్వానం-ఏస్సీ డి.డి. యు. ప్రవీణ్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంద్వారా అర్హులైన ఏస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకోసం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పూర్తిగా సద్వినియోగపం చుకోవాలని ఎస్.సి. డి.డి. ఉప సంచాలకులు యు. ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి హైదరాబాద్ జిల్లా నివాసితుల షెడ్యూల్డ్ కులాలకు చెందిన అర్హతగల విద్యార్థులకోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. రిజిస్ట్రేషన్‌కోసం అర్హతగల విద్యార్థులు ఫిబ్రవరి 1వ తేదీనుంచి మార్చి నెల 31వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకువచ్చని ఆయన తెలిపారు. ఈ పథకంలో లబ్ధిపొందేందుకు తగిన మార్గదర్శ కాలను పాటించవల్సి ఉంట ుంద న్నారు. ప్రధానంగా కుటుంబ ఆదాయం రూ.5లక్షలుకంటే తక్కు వగా అన్ని మూలాలనుంచి సంవత్స రానికి ఉండాలన, అర్హతగల దేశాల్లో యు.ఎస్ ,ఏ.,కెనడా, జర్మనీ,ఫ్రాన్స్, యు.కె.,సింగపూర్,జపాన్,దక్షిణ కొరి యా, ఆస్ట్రేలియా ,న్యూజిలాండ్ ఉన్నా య న్నారు. స్కాలర్‌షిప్ గ్రాంటు రూ. 20లక్షల వరకు లేదా అడ్మిషన్ లెటర్ ప్రకారం ఏది తక్కువైతే అది,వన్-వే ఎకనామిక్ టిక్కెట్ ,వీసా ఛార్జీలు ఉంటాయని, ఒక కుటుంబం నుంచి ఒక్కరికిమా త్రమే తగిన అవకా శం ఉంటుందన్నారు. గ్రాడ్యుయేషన్లో 60 శాతం, జీఆర్ఈ /జీమ్యాట్, ఇంగ్లీష్‌లో ప్రవీణ్యత పరీక్షల్లో ఏలిజిబి లిటీ స్కోర్ పొందవల్సి ఉంటుం దన్నారు.

## ఉద్యమకారులకోసం...మరో ఉద్యమం

*మొదటిపేజీ తరువాయి...* బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు.మేనిఫెస్టో లో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం తీర్చాలని కోరారు.తెలంగాణ అస్తిత్వం కోసం ఉద్యకారుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు రాజకీయ పార్టీ ఖచ్చితంగా పెడతామని కవిత పేర్కొన్నారు.జేపీసీ నేతలు ప్రసంగించారు.ఫ్యూచర్ సీఎమ్ కవిత- అంటూ కార్యకర్తలు హర్ష ధ్వానాలు చేయడం గమనార్హం.తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ను కొందరు విమర్శించినా ఆయన పక్కన ఉన్న రాజకీయ శక్తుల వల్లె ఉద్యకారులకు నమ్ముకున్న రాజకీయ నేతలకు అన్యాయం జరిగిందని ఎక్కువమంది నేతలు అభిప్రాయ పడ్డారు.బీజేపీ కాంగ్రెస్ బీ ఆర్ ఎస్ లకు ప్రత్యామ్నాయంగా కొత్త రాజకీయ శక్తిగా తెలంగాణ జాగృతి ఎదుగురుందని ఉద్యమ కారుల కోసం మరో ఉద్యమం ప్రారంభమవుతుందని కవిత పేర్కొన్నారు.కోదండరామ్ ఆకునూరి మురళి కృష్ణులు ఉద్యమకారులకోసం యువత కోసం చేస్తున్నదేమిటో చెప్పాలని ఆమె కోరారు.స్వరూప పూలమ్మస్వాతి పద్మ నవీన్ చారి రాహుల్ రంజిత్ యాదవ్ కుమార స్వామి సిధారెడ్డి ప్రభు గుప్త కాచం సత్యనారాయణ గుప్త వీరేందర్ మురళీధర్ దేశ్ పాండే బత్తుల సోమయ్య అంజిరెడ్డి సాయి రామ్ సలీం తదితరులు ప్రసంగించారు.

## అడ్డగుట్టలో...
# ట్రాఫిక్ సంక్షోభం

*మొదటిపేజీ తరువాయి...*ప్రాంతంలో హాస్టళ్ల సంఖ్య పెరగడం వల్ల మౌలిక వసతుల సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవన వినియోగ అనుమతులు, పార్కింగ్ నిబంధనలు, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు ఎంతవరకు అమలవుతున్నాయన్నదానిపై స్పష్టత కోరుతున్నారు. **ఫిర్యాదులు పలుమార్లు... శాశ్వత పరిష్కారం కనిపించలేదు..** ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, పరిస్థితిలో గణనీయ మార్పు కనిపించడం లేదని కాలనీ వాసులు చెబుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, అక్రమ పార్కింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు, హాస్టళ్ల నిబంధనల తనిఖీలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. **సమన్వయ చర్యలపై స్థానికుల ఎదురు చూపు..** అడ్డగుట్టలో పెరుగుతున్న ట్రాఫిక్ సంక్షోభం దృష్ట్యా ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం సమన్వయంతో దీర్ఘకాలిక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. స్థానికులు తక్షణ ఉపశమనం కోసం కఠిన చర్యలను కోరుతున్నారు.

## అంజయ్య నగర్, ప్రేమ్ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.18 లక్షల ప్రతిపాదన
### మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, ప్రేమ్ నగర్ కాలనీలలో ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.18,00,000/- (పద్దెనిమిది లక్షల) వ్యయంతో ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి మంజూరు చేయాలంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంజూరి ప్రతిపాదన పత్రాలను ఆర్యవైశ్య సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కాలనీలలో చిన్న సమావేశాలు, సభలు, కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కమ్యూనిటీ హాల్ ఉపయోగపడుతుందని తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఆర్యవైశ్య సంఘం సభ్యులు గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పబ్బ మల్లేష్ గుప్తా, కందికొండ యాదగిరిగుప్త, తడుపునూరు రవికుమార్ గుప్తా, వి. ప్రభు గుప్తా, సత్యనారాయణ గుప్తా, పల్లెల వీరేశం గుప్తా, ఖండే వెంకటేశం, వెంకటేశం, సతీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ....

## ఘనంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం





సైబరాబాద్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ పి. నరేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని సీఐ పి.నరేష్ తెలిపారు.

## దివ్యాంగుడికి బియ్యం, నిత్యావసరాల పంపిణీ

**తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిరుపేద దివ్యాంగుడికి బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో బోరబండ భరత్‌నగర్‌లో నివసిస్తున్న వెంకటేష్‌కు ఈ సహాయం అందజేశారు. వెంకటేష్ బట్టల దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయన తండ్రి పి. మల్లయ్య (దినవరం) కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సమాజ సేవకురాలు కే. భానుప్రియ రెడ్డి స్పందించి ఒక బస్తా బియ్యం సహా ఇతర అవసరమైన సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా భానుప్రియ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమానికి సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సహకారానికి దివ్యాంగుల తరఫున మెరుగు శివకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసులు - ప్రజల మధ్య సాన్నిహిత్యం పెంపొందించడమే మా లక్ష్యం.. సిఐ రాజశేఖర్ రెడ్డి

**కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబరాబాద్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కేపిహెచ్బి సిఐ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో ట్రాఫిక్ లా & ఆర్డర్ సిబ్బంది ఫోరమ్ మాల్‌లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రజలతో మమేకం కావాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ వేడుకల్లో "రోలింగ్ క్రీపర్ (జాసన్)" లైవ్ బ్యాండ్ ఆకట్టుకోగా, మిమిక్రీ ప్రదర్శనలు సందడి చేశాయి. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు పవన్ కుమార్, సంగీత దర్శకుడు మహేష్ ధీర, మిమిక్రీ ఆర్టిస్టులు శివ ప్రసాద్, ఎల్.ఆర్. వెంకటేశ్వర్లు పాల్గొని ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "పోలీసులు--ప్రజల మధ్య సాన్నిహిత్యం పెంపొందించడమే మా లక్ష్యం. సైబరాబాద్ కమిషనరేట్ సేవలు ప్రజల భద్రతకు అంకితం" అని పేర్కొన్నారు.

## భారత్‌లోనే తొలి ఎయిర్ ప్యూరిఫైడ్ బస్ సర్వీస్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలోనే తొలిసారిగా బస్సు లోపలి గాలిని శుద్ధి చేసే సౌకర్యంతో కూడిన సేవను ప్రముఖ అంతర్‌నగర బస్సు సంస్థ ప్రారంభించింది. హైదరాబాద్ బెంగళూరు మరియు బెంగళూరు హైదరాబాద్ మార్గాల్లో ఈ ప్రత్యేక గాలి శుద్ధి బస్సులు అందుబాటులోకి వచ్చినట్లు సంస్థ ప్రకటించింది. దీని ద్వారా ప్రయాణికులు మరింత స్వచ్ఛమైన వాతావరణంలో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అనుభవించనున్నారు. ఈ బస్సుల్లో అమర్చిన అధునాతన వడపోత పరికరాలు దుమ్ము, ధూళి, దుర్వాసనలు వంటి కాలుష్య కారకాలను నిరంతరం తొలగిస్తాయి. బస్సు లోపలి గాలి నాణ్యతను బయటి వాతావరణంతో పోలిస్తే ఐదు రెట్లు మెరుగ్గా ఉంచే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందని సంస్థ వెల్లడించింది. దీర్ఘకాల ప్రయాణాల్లో ప్రయాణికుల ఆరోగ్య పరిరక్షణకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొంది.

హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ రవాణా కమిషనర్ మరియు జిల్లా రవాణా అధికారి సి. రమేశ్ జెండా ఊపి ఈ సేవను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్‌నగర ప్రయాణాల్లో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల్లో గడుపుతారని, అలాంటి సందర్భాల్లో శుభ్రమైన గాలి అందించడం అత్యంత అవసరమని తెలిపారు. సాంకేతికత ఆధారిత ప్రజా రవాణా అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగని అభిప్రాయపడ్డారు. సంస్థ నిర్వహించిన అధ్యయనాల ప్రకారం, నగరాల మధ్య నడిచే బస్సుల లోపలి గాలి కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన ప్రమాణాల కంటే రెండు నుంచి మూడు రెట్లు అధికంగా ఉండే అవకాశముందని వెల్లడించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక గాలి శుద్ధి మరియు పర్యవేక్షణ పరికరాలను అమర్చినట్లు సంస్థ తెలిపింది. ప్రయాణ సమయంలో బస్సులోనే గాలి నాణ్యత వివరాలు ప్రత్యక్షంగా చూసే సౌకర్యం కూడా కల్పించినట్లు వెల్లడించింది.

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ....

## ఘనంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ బాలరాజ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు,కానిస్టేబుళ్ళు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొద్దు లచ్చిరెడ్డికి ఎస్.కె.డి నగర్ కాలనీ వాసుల కృతజ్ఞతలు

**శాలువాతో సత్కరించిన కాలనీ వాసులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్.కె.డి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి, కాలనీ అభివృద్ధికి కృషి చేసిన తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్‌గా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాలనీలో అభివృద్ధికి నిరంతరం కృషి చేసి నందుకు, సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు వారిని సత్కరించుకోవడం తమ బాధ్యత అని కాలనీ వాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు, రాఘురాంనేత, ఈర్లపల్లి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, ఎరువ వెంకట్‌రెడ్డి, చక్రధర్‌రావు, పి. వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌గౌడ్, మంద ప్రభాకర్, గోపాల్‌రావు, రాజగోపాల్‌రావు, సుబ్బారావు, కాంతారావు, శంకరన్న, వెంకటహరి, వెంకట్రావు, భరత్‌లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ

హైదరాబాద్ మేజర్ న్యూస్ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హైదరాబాద్‌లో తెలంగాణ ఆల్ సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది. వీఎస్టీ సెంటర్ నుంచి ఇందిరా పార్క్ వరకు సాగిన ఈ ర్యాలీని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, కార్మిక హక్కులను కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ, ఏఐటియుసీ, సిఐటియు, ఐఎఫ్టియు, యూటీఐ, హెచ్ఎంఎస్, బీఆర్టియు, కిసాన్ ఐక్య కార్యాచరణ కమిటీ తదితర ట్రేడ్ యూనియన్లు, అనుబంధ సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎర్రగానీ నాగన్న గౌడ్, ఆర్.డి. చంద్రశేఖర్, వి. భాస్కర్ రెడ్డి, ఆదిల్ షరీఫ్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, మొగుళ్ళ రాజిరెడ్డి, కొమురెల్లి రాజిరెడ్డి, అబ్రహం, జగన్మోహన్ రెడ్డి, రాఘవ రాజు, వీఎస్టీ పాల్, శ్రీనివాస్ యాదవ్, కొండ అన్నపూర్ణ, మల్లేష్ గౌడ్, రామకృష్ణారెడ్డి, హమీద్ భాయ్ తదితరులు హాజరయ్యారు.

## అదనపు రుసుములు కట్టాలని ప్రజలకు వత్తిడి

మణికొండ , మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః గత 5 సంవత్సరాల నుండి ఏమి పట్టించుకోకుండా ప్రజల బాధలను పట్టించుకోకుండా నీటి సరఫరా చేసిన బకాయిలు లేకున్నా, లెక్కా పత్రం లేని నీటి బిల్లులు మరియు అదనపు రుసుము కట్టాలని ప్రజలను వత్తిడి చేస్తున్నారని, కట్టని యెడల నీటి సరఫరా ఆపివేస్తామని బెదిరిస్తున్న జలమండలి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని పురజనుల కార్యాచరణ కమిటి సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ పంచాయితి, మున్సిపల్ కౌన్సిల్ సమయంలో ప్రస్తుతం గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌లో విలీనము అయ్యేవరకు కూడా మురుగునీటి వ్యవస్థ, పైప్‌లైన్లు వేయడం, జలమండలి సిబ్బంది జీతాలు కౌన్సిల్ తరపున చెల్లిస్తూ వచ్చినా, ప్రజలనుండి మళ్లి చెల్లించమని వత్తిడి చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

**IN THE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DSTRICT AT: L.B. NAGAR**

OS. NO. 1313 of 2025

BETWEEN:

1. SMT. KANDIKUPPA UMADEVI, W/o: Late Sri. Kollapalli Subramanyam, Aged: 71 yrs, Occ: Housewife
2. Sri. KOLLPALLI SRINIVASA SUDHEER, S/o: Late Sri. Kollapalli Subramanyam, Aged: 47 yrs, Occ: Pvt employee.
3. Sri. KOLLAPALLI S. N. SASIDHAR, S/o: Late Sri. Kollapalli Subramanyam, Aged: 45 yrs, Occ: Pvt employee.

All (1 to 3) R/o: H.No 2-19-67, Street No.9, Kalyanpuri Colony, VTC: Uppal, Medchal -Malkajgiri District, Telangana, Telangana-500039. ...Plaintiffs

AND

1. The MRO, Uppal.
2. All Concerned ...Defendants

To,
All Concerned
Defendant no. 2

Please take notice that the Plaintiffs have filed the above-mentionedsuit for Declaration of Legal Heirs of Late Sri. Kollapalli Subramanyam. This is to inform that the above case is posted on 17-02-2026 for appearance at 10.30 AM. You are directed to be present on the said date and time personally or through a duly instructed counsel and in absence of the same the case shall be decided ex-parte.

(BY THE ORDER OF THE COURT)

**T.N. HARIPRIYA,** Advocate
H.No. 2-17-76/2/46
Raghavendranagar Colony,
Opp Sy of India Uppal Road
Hyderabad 500039, Ph: 9848219788

## భాగో మొబిలిటీ సమగ్ర విద్యుత్ ద్విచక్ర సేవలు ప్రారంభం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా, హోండా పవర్ ప్యాక్ ఎనర్జీ ఇండియాతో భాగస్వామ్యంగా భాగో మొబిలిటీ సంస్థ పట్టణ చలనశీలత రంగంలో పనిచేస్తున్న కార్మికుల కోసం సమగ్ర విద్యుత్ ద్విచక్ర వాహన సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ సేవలను మొదట ఢిల్లీ, బెంగళూరు నగరాల్లో ప్రారంభించి, రాబోయే మూడేళ్లలో దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు హోండా సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ ముట్సువో ఉసుయ్ తెలిపారు. డెలివరీ భాగస్వాములు, ప్రయాణ సేవల డ్రైవర్లు, చివరి దశ సరుకు రవాణా రంగ కార్మికులకు ఒకే చందా విధానం ద్వారా విద్యుత్ ద్విచక్ర వాహనం వినియోగం, బ్యాటరీ మార్పిడి సదుపాయం, నిర్వహణ, సాంకేతిక సహాయం అందించనున్నట్లు సంస్థ పేర్కొంది.అధిక ముందస్తు వాహన ఖర్చులు, నిర్వహణ భారాలు, పని నిలిచిపోయే సమయం వంటి సమస్యలను తగ్గించి కార్మికుల ఆదాయ సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ సేవలను రూపొందించినట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా హోండా సంస్థ విద్యుత్ ద్విచక్ర వాహనాలను అందించనుండగా, హోండా పవర్ ప్యాక్ ఎనర్జీ ఇండియా సంస్థ బ్యాటరీ మార్పిడి కేంద్రాల ద్వారా తక్షణ బ్యాటరీ మార్పిడి సౌకర్యం కల్పిస్తుందని తెలిపింది.ఈ సహకారం ద్వారా పట్టణ రవాణా రంగంలో పనిచేసే కార్మికులకు సురక్షితమైన, విశ్వసనీయమైన, సమర్థవంతమైన విద్యుత్ వాహన పరిష్కారాలు అందించడమే లక్ష్యమని ముట్సువో ఉసుయ్ పేర్కొన్నారు. ఈ సమగ్ర విధానం ద్వారా దేశవ్యాప్తంగా విస్తరించగల ఆచరణాత్మక సేవలను అందిస్తున్నామని భాగో మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్య గోయల్ తెలిపారు.

## ఘనంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన్మదిన వేడుకలు

- ప్రజాభిమాని, డైనమిక్ లీడర్ ప్రేమ కుమార్ పుట్టిన రోజు వేడుకలు
- తరలివచ్చిన అభిమానులు ఘన సత్కారం
- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: జనసేన రాష్ట్ర నాయకులు కూకట్ పల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆసియా అతిపెద్ద కాలుగా పేరు అందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని 5వ ఫేస్ లో గల కూకట్‌పల్లి నియోజకవర్గం ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకల సంధర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ప్రజా నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ను జన సైనికులు, వీర మహిళలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కాలనీవాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, శాలువాలు, పూలమాలలు వేసి పూల బొకేలు ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనను ఫోను ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వీర మహిళ గాలి అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం



ప్రజలతో మమేకమై........ సామాజిక సేవలతో...







మాదాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జీడిమెట్ల, మేడ్చల్ పరిధిలో పోలీసులు ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై పలు అవగాహన కార్యక్రమాలు చేశారు. పోలీసింగ్‌తో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ మియాపూర్, రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు, యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లకు గులాబీ పువ్వులు, చాక్లెట్లు ఇచ్చి అభినందించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇలా కమిషనరేట్ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలతో 24వ ఆవిర్భావ దినోత్సవం ప్రజల మధ్య ఒక పండుగలా ఘనంగా నిర్వహించారు.

## అశోక వన్ మాల్‌లో సైబరాబాద్ కమిషనరేట్ 24వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు






కూకట్ పల్లి మేజర్ న్యూస్, : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అశోక వన్ మాల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్ర మాలను సిఐ కె.వి. సుబ్బారావు పర్యవేక్షించారు. వేడుకల్లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు, మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చిన్నారుల ప్రతిభకు హాజరైనవారు అభినందనలు తెలి పారు.కార్యక్రమం సంద ర్భంగా విద్యార్థులతో సిఐ సుబ్బా రావు మమేకమై పోలీసింగ్ విధులు, సైబరాబాద్ కమిష నరేట్ చరిత్ర, ప్రజా భద్రతలో పోలీసుల పాత్ర గురించి అవగాహన కల్పించారు. పోలీసులు–ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికలలో 90 శాతం సీట్లు కాంగ్రెస్ పార్టీవే

### పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 90 శాతం సీట్లతో విజయం సాధిస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ ను పిసిసి ప్రధాన కార్యదర్శి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు వ్యక్తిగత విమర్శలు చేస్తూ.. బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎన్నికల్లో పార్టీని విజయం వైపు తీసుకెళ్తున్నాయని పేర్కొన్నారు . ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## ప్రజల్లో మానసిక పరివర్తన రావాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజల్లో మానసిక పరివర్తన రావాలని సామాజిక జీవనంలో మానవత్వం, ఐక్యత , విలువల రాహిత్యం తోనే సమాజం నాశన మవుతుందని సజ్జన్ సమాజ్ ఇంట ర్నేషనల్ సంస్థ ఫౌండర్, చైర్మన్ ముస్తాక్ అహ్మద్ అభిలాష్ అభిప్రా యపడ్డారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంస్థ డైరెక్టర్ మసూద్ అలీ ఖాన్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 14 , 15 తేదీల్లో సుందరయ్య విజ్ఞాన్ భవన్ లో గొప్ప సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో వివిధ దేశాల నుంచి 250 మంది డెలిగేట్స్, 400 మంది ముఖ్య కార్యకర్తలు హాజరుకానున్నట్లు వెల్లడించారు. గత ఏడాదికాలంగా విలువల పై అవగాహన కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజెస్ ,యూనివర్సిటీల్లో విద్యార్థులతో ముఖాముఖి అవుతున్నట్లు చెప్పారు. సంస్థ వ్యక్తి నిర్మాణ కేంద్రంగా పనిచేస్తూ సామాజికపరమైన మానసిక, నేర, విలువలపై అవగాహన కోసం పనిచేస్తున్నట్లుగా పేర్కొన్నారు. సమాజ, దేశ పరివర్తన కారులను ఈ సదస్సుకు ఆహ్వానిస్తున్నట్లుగా స్పష్టం చేశారు.

## సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా... ఉపేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



చార్మినార్, మేజర్ న్యూస్,: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ నూతన మేనేజింగ్ డైరెక్టర్ గా ఎం.ఉపేందర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మేనేజింగ్ డైరెక్టర్ గా అదనపు బాధ్యతలతో నిర్వహించిన కె. వేణుగోపాల్ రావును యువజన సర్వీసుల శాఖ జనరల్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సంస్థ ను మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ఉద్యోగులు, అధికారులు సంస్థ ను మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయాలన్నారు. వేణుగోపాల్ రావు మాట్లాడుతూ తన పదవి కాలంలో తనకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగనాథన్, అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, ట్రైనింగ్ ఇంచార్జి నవీన్ కుమార్, ఆసిఫ్ అలీ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైన్ పార్టీ,బ్లాక్ డాగ్ గుర్తు కల్వకుంట్ల కవిత పెట్టుకోవాలి

▶▶ ఉద్యమకారులను మోసం చేస్తున్న కవిత : డాక్టర్ పిడమర్తి రవి

▶▶ కెసిఆర్,కేటీఆర్‌లు ఉద్యమకారులను ఘోరంగా అవమానపరిచారు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కవిత పెట్టబోయే పార్టీ పేరు వైన్ పార్టీ, సింబల్గా బ్లాక్ డాగ్ గుర్తు పెట్టుకోవాలని మార్వాడి గో బ్యాక్ జేఏసీ నాయకుడు పిడమర్తి రవి అన్నారు. ఆమె ఎమ్మెల్సీ , ఎంపీగా ఉన్నప్పుడు, కెసిఆర్ 10 ఏండ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు ఉద్యమకారుల గురించి మాట్లాడని కవిత, ఇప్పుడు కొత్తగా ఉద్యమకారుల ఆత్మగౌరవం పేరిట మరోసారి తెలంగాణ ఉద్యమకారులని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుడు మార్వాడి గో బ్యాక్ జేఏసీ నాయకుడు పిడమర్తి రవి ఆరోపించారు. గురువారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల కన్వీనర్ ఎండి రహీం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడమర్తి రవి మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత మరోసారి ఉద్యమకారుల ఆత్మగౌరవం పేరిట సభలు, సమావేశం నిర్వహించడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమకారులకు పెన్షన్ , 250 గజాల ఇంటి స్థలం ఇవ్వకుండా కాలం గడిపారని చెప్పారు. వీళ్లు మళ్లీ అధికారం కోసం వేరువేరుగా ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. మద్యం వ్యాపారంలో కుంభకర్ణుల వల్లే తిని, కల్తీ మద్యంతో వ్యాపారం చేసింది. రూ .20 వేల కోట్లు టార్గెట్ గా మద్యం మాఫియాని తన చేతిలో పెట్టుకొని ఢిల్లీ జైలుకు వెళ్లడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు..తెలంగాణ మహిళల యొక్క ఆత్మ గౌరవాన్ని అవమానపరిచిందని చెప్పారు. తను 200 కోట్ల రూపాయలు పెట్టి సొంతంగా ఇల్లు నిర్మించుకున్నదని వెల్లడించారు.. తన వద్దనున్న డబ్బులు నుంచి ఉద్యమకారులకు 250 గజాల స్థలం కొనివాలని ఉద్యమకారులందరికి కూడా డబుల్ బెడ్ రూమ్ కట్టియాలని డిమాండ్ చేశారు. తెలంగాణను తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని, ప్రజలకు సేవ చేయాలని కవితకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కొండల శ్రీనాథ్ రావు, మహిళా నాయకురాలు కోటగిరి ఉషారాణి, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్, నక్క మహేష్, బిసి నాయకులు పోచం అశోక్, ఉద్యమకారులు గుర్రం కోటేష్, చాగంటి శేఖర్,రాకేష్ కుమార్, ప్రేమ్ రాజ్, గోవర్ధన్, మహమ్మద్ కాక, రమేష్ బాబు, శ్రీధర్,శ్రీకాంత్ రజక, ఉపేందర్ గౌడ్, నరేందర్ ,నరేష్, బాలకృష్ణ, కేశవ్, ఓంకార్, రాజు యాదవ్,పాల్గొన్నారు.

## శివరాత్రి మహోత్సవాలకు సిద్ధమవుతున్న శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానము లో వేంచేసి యున్న (3) శివాలయములలో తేది 15-02-2026, ఆదివారము రోజున మహా శివరాత్రి పర్వదినము పురస్కరించుకొని సుమారు 50 వేలకు పైగా భక్తులు శ్రీ స్వామి వార్ల దర్శనము, అభిషేకముల నిమిత్తము భక్తులు వస్తారని అంచనా. అట్టి అసంఖ్యాక భక్తుల రాక సందర్భంగా వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుణ్డా చేయవలసిన ఏర్పాట్ల పై ఆలయ ఈవో లావణ్య ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో చైర్మన్ మరియు ధర్మకర్తలు ఆలయ్ ఆర్చక సిబ్బంది పాల్గొన్నారు. ప్రధానంగా మహా శివరాత్రి రోజున ఉ.5.30 ని.ల నుండి నిర్వహించబడు రుద్రాభిషేకముల, అర్చనల భక్తులకు సౌకర్యవంతముగా పూజాదికాలు చేయుటకు అర్చకులకు సూచనలు ఇవ్వడం జరిగింది. వేసవి తాపం నుండి ఉపశమనం కొరకు ఆలయములో చలువ పందిర్లు వేయడం జరుగుచున్నది. ఉపవాసము యుండే భక్తులకు దేవస్థానము తరపున ఉచిత తీర్థ ప్రసాద వితరణతో పాటుగా వివిధ రకాల పండ్లు, పాలు, మజ్జిగ కూడా భక్తులకు అందించుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి. అదనపు ప్రసాదము, సేవా టిక్కెట్ల కౌంటర్లు, పారిశుధ్య నిర్వహణకు అదనపు స్వీపర్లు, భద్రత నిమిత్తము అదనపు సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. భక్తులకు శివరాత్రి పర్వదినమున ఆహ్లాద కరమైన వాతావరణము కల్పించుటకు రోజంతయు వివిధ సాంస్కృతిక సంస్థల సహకారముతో అధ్యాత్మిక ప్రవచనాలు, భరత నాట్యము, కూచిపూడి నృత్యం వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.




## అణగారిన వర్గాల అభ్యున్నతికి సంత్ రవిదాస్ చేసిన సేవలు చిరస్మరణీయం : వడ్డేపల్లి రాజేశ్వరరావు

**మూసాపేట్‌లో సంత్ రవిదాస్ జయంతి వేడుకలు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్, సంత్ రవిదాస్ జయంతిని పురస్కరించుకుని మూసాపేట్ జనతా నగర్‌లోని మోచి బస్తీలో ఉన్న గురు రవిదాస్ జీ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మోచి సంఘం ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన రాజేశ్వరరావును మూసాపేట్ మోచి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సంత్ శిరోమణి జగద్గురు రవిదాస్ జీ మహారాజ్ సమాజానికి సమానత్వం, మానవత్వం, ఐక్యత వంటి విలువలను బోధించిన మహనీయుడని పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేకుండా అందరూ సమానమే అనే సందేశాన్ని ఆయన తన జీవితం ద్వారా ఆచరణలో చూపించారని కొనియాడారు.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి సంత్ రవిదాస్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన బోధనలు నేటి యువతకు




మార్గదర్శకమని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని రాజేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ సీనియర్ బీజేపీ నాయకులు కర్కా డాకయ్య, ఐలయ్య యాదవ్, శేఖర్ గుప్తా, సాయి, మోచి కమిటీ నాయకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన కాలని వాసులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ సుల్తాన్ వాల్వ పక్కన ఉన్న దుర్గ భవాని నగర్ కాలనీ నందు ఎన్నో సంవత్సరాల క్రితం వేయడం వల్ల ప్రస్తుత జనాభాకు సరిపోక డ్రైనేజీ మరియు రోడ్లు ధ్వంసం కావడం జరిగింది.దీనివల్ల ప్రతినిత్యం రోడ్ల డ్రైనేజీ పొంగిపొర్లుతుందని కావున నూతన డ్రైన్లు మరియు రోడ్లు మంజూరు చేయాలని కాలనీవాసులు సుధీర్ రెడ్డి ని కోరడం జరిగింది.వెంటనే స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి ఒకసారి అట్టి ప్రాంతాన్ని పరిశీలించి తగు నివేదిక అందజేయాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు చలమల యాదిరెడ్డి,కనకేశ్ కాలనీవాసులు మునీరుద్దీన్, రియాజుద్దీన్,రషీద్,ఖదీర్,సలీం,బాబా తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ల్యాంబ్ చర్చిలో
# ప్రేమ విందు కార్యక్రమం

▶▶ ముఖ్య అతిథిగా హాజరైన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

▶▶ వనస్థలిపురంలోని చర్చిల ఫాస్టర్లు, ప్రతినిధులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని లిటిల్ ల్యాంబ్ చర్చిలో ప్రేమ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. వనస్థలిపురం డివిజన్‌లోని పలు చర్చిల ఫాస్టర్లు, ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అందజేత కార్యక్రమాలలో భాగంగా క్రైస్తవ సోదరులకు ప్రేమ విందు కార్యక్రమం పేరుతో వారి సంక్షేమానికి నిధులు అందజేస్తుందన్నారు. ఇలాంటి ప్రేమ విందు కార్యక్రమాల ద్వారా క్రైస్తవుల మధ్య సోదర భావానికి చిహ్నంగా దోహదపతాయని కార్పోరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ రెవరెండ్ డా. కె. సుదర్శన్‌రావు, రెవరెండ్ ప్రమోద్, ఎన్. జాన్, టి.ఎస్.బాబురావు, సురేష్‌కుమార్, జార్జ్ ముల్లర్, ఎన్.ఏలియా, రఘురామ్, జాకబ్ ప్రసాద్, కాంతారమేష్, విజయలక్ష్మి లాజరస్, వనస్థలిపురంలోని పలు చర్చిల ఫాస్టర్స్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# గీతంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి,: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఈ నెల 18, 20 తేదీలలో రెండు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనుంది. సాంకేతిక నైపుణ్యాల బలోపేతంతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధనా స్కాలర్ల పరిశోధనా సామర్థ్యాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు విశ్వవిద్యాలయ అధికారులు గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 18న 'అనిశ్చిత పరిస్థితుల్లో డేటా ఆధారిత నిర్ణయాలు' అనే అంశంపై డాక్టర్ బిస్మార్క్ సింగ్ అతిథి ఉపన్యాసం ఇవ్వనున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల విశ్లేషణాత్మక, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం అధ్యాపకులు, పరిశోధనా స్కాలర్ల కోసం ప్రత్యేక పరిశోధనా చర్చాగోష్ఠి నిర్వహించనున్నట్లు, దీనిని డాక్టర్ చంద్రశేఖర్ ఉద్దగిరి సమన్వయం చేస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా, ఫిబ్రవరి 20, 21 తేదీలలో 'క్వాలిటీ బై డిజైన్: ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన సమన్వయం' అంశంపై రెండు రోజుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని గీతం నిర్వహించనుంది. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఫార్మాస్యూటికల్ పరిశోధనలోని వివిధ దశల్లో, గణాంక సాధనాల వినియోగంపై ఈ కార్యక్రమం దృష్టి సారించనుంది. విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన పరస్పర చర్యలు, జ్ఞాన మార్పిడికి ఇది ఒక క్రియాశీలక వేదికగా నిలవనుందని, కార్యక్రమాన్ని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేస్తారని తెలిపారు.

ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు అంతర్‌విభాగ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడంలో గీతం హైదరాబాద్ తన నిబద్ధతను కొనసాగిస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రద్దు చేసే వరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తాం

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంత వరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి స్పష్టంచేశారు. కార్మిక వర్గం దేశ వ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సిపిఐ, సిపిఐ(ఎం) సిపిఐ(ఎంఎల్ న్యూడెమోక్ర సీ), సిపిఐ (ఎంఎల్ మ్యాస్లైన్), ఎఐఎఫ్బి, ఎస్యుసిఐ తదితర వామపక్ష పార్టీలు గురువారం నారాయణగూడ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేక నల్లా చట్టాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా గురువారం 10 వామపక్ష పార్టీలు, 10 కేంద్ర కార్మిక సంఘాలు, 500లకు పైగా ప్రజా సంఘాలు సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ సమ్మెలో దాదాపు 30 కోట్ల మంది భాగస్వామ్యమైయ్యారని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనన్నారు. కార్మికులు తమ రక్తాన్ని దారపోసి అనేక త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కుదించి కేంద్ర ప్రభుత్వ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేసేంత వరకు తమ ఉద్యమాలు కొనసాగుతునే ఉంటాయని స్పష్టం చేశారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో కార్మికులు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు, చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ 4 కోడ్లగా కుదించిందన్నారు. తద్వారా కార్మిక వర్గానికి సమ్మె చేసే హక్కును సంఘం పెట్టుకునే హక్కును హరిస్తూ యజమన్యాలకు బానిసలుగా మార్చే ఈ విధానాలను పూర్తిగా నిరసిస్తున్నమని తెలిపారు. సిపిఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) అధికార ప్రతినిధి చలపతి రావు మాట్లాడుతూ కోట్లాది గా ఉన్న కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన కార్మిక శాఖను ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తూన్నాయన్నారు. సిపిఐ (ఎంఎల్ మాస్లైన్ ) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి హమ్మేశ్ మాట్లాడుతూ దేశ ప్రజల హక్కులను కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మె కొనసాగుతోందన్నారు. సిపిఐ(ఎంఎల్) లిబరేషన రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేశ్ రాజా, ఎస్యుసిఐ రాష్ట్ర కార్యదర్శి మురహరిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని ఆగ్రహాం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి నరసింహా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజయ్య నాయక్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.స్టాలిన్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్.శ్రీకాంత్, వామపక్ష పార్టీలు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌లో ప్రత్యేక రైల్లో కాశ్మీర్ , వైష్ణో దేవి పుణ్యక్షేత్ర యాత్ర




హైదరాబాద్: కాశ్మీర్, వైష్ణో దేవి ఆలయాలను దర్శించుకోవాలనుకునే యాత్రికుల కోసం ఏప్రిల్ 11న ప్రత్యేక రైలు యాత్ర ప్రారంభం కానుందని సౌత్ స్టార్ రైల్ ప్రోడక్ట్ డైరెక్టర్ విగ్నేష్ తెలిపారు. ఇండియన్ రైల్వేస్ ప్రవేశపెట్టిన 'భారత్ గౌరవ్' పథకంలో భాగంగా, పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన 'టూర్ టైమ్స్' సంస్థ ఈ యాత్రను నిర్వహిస్తోంది. 2026, ఏప్రిల్ 11న మదురై నుండి ప్రారంభమై, తెలుగు రాష్ట్రాల మీదుగా సాగుతుంది. బోర్డింగ్ పాయింట్లు: పెనుకొండ, ధర్మవరం, అనంతపూర్, గుత్తి, డోన్, కర్నూల్, గద్వాల్, మహబూబ్ నగర్ మరియు సికింద్రాబాద్ స్టేషన్ల నుండి పర్యాటకులు రైలు ఎక్కవచ్చు. బుకింగ్ వివరాలు: ఈ ప్రత్యేక రైలు సాధారణ ×=జుజ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండదు. కేవలం ఎఎఎ.శీబతీ-ఎఅవెం.అఅ సందర్శించడం ద్వారా లేదా 93550 21516 నంబర్‌లో సంప్రదించి నేరుగా రిజర్వేషన్ చేసుకోవాలి. ప్యాకేజీలు మరియు సందర్శనీయ స్థలాలు: కాశ్మీర్ హాలిడే స్పెషల్ (13 రోజులు): ఆగ్రా (తాజ్ మహల్), మధుర, శ్రీనగర (మొఘల్ గార్డెన్స్), సోన్మార్గ్, గుల్మార్గ్, అమృత్సర్ (గోల్డెన్ టెంపుల్) మరియు ఢిల్లీలను సందర్శించవచ్చు. ధరలు: స్లీపర్ క్లాస్ (2ూా) – ?42,400 నుండి ప్రారంభం. వైష్ణో దేవి యాత్ర: ఆగ్రా, మథుర, హరిద్వార్, రిషికేష్, కురుక్షేత్ర, వైష్ణో దేవి, అమృత్సర్ మరియు ఢిల్లీలను సందర్శించే అవకాశం ఉంటుంది. రైలు ప్రత్యేకతలు మరియు సౌకర్యాలు: ఈ ప్యాకేజీలో ప్రయాణికులకు భారత ర్వేలు 33% సబ్సిడీని అందజేస్తున్నాయి. రైలులో పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్, సెక్యూరిటీ మరియు అపరిమిత దక్షిణ భారత భోజన వసతి కల్పించబడుతుంది. వసతి, బస్సు రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్ మరియు మూడు పూటల భోజనం ప్యాకేజీలోనే ఉంటాయి. ఆసక్తి గల యాత్రికులు వెంటనే తమ సీట్లను బుక్ చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గురించి మాట్లాడే అర్హత కవితకు లేదు



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ కారుల గురించి మాట్లాడే అర్హత కవిత కు లేదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. గురువారం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ లో అనేక మంది ఉద్యమ కారులు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం లో చేరారు. కంచర్ల మంజూష ను రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా సింగరాజు శ్యామల, నిట్ట పద్మ, సలీం, అస్లామ్, వేణు గోపాల్, ప్రమోద్ తదితరులు జాయిన్ కావటం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ స్వామి, దయానంద్, నాగజ్యోతి, జగన్ యాదవ్, రాజేందర్, శివ కుమార్ నేత, రోజా నేత, ఆర్కే భూపాల్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ హత్య చేసిన వాళ్ళే సంతాప సభ పెట్టినట్లు 10 సంవత్సరాలు అధికారం లో ఉన్నప్పుడు ఉద్యమ కారుల ఆత్మ గౌరవం దెబ్బ తీసిన కవిత గారు ఈ రోజు తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవ సభ పెట్టటం జరిగింది. గత 10 సంవత్సరాలులో ఎంపీగా ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఒక్కరోజు ఉద్యమ కారుల గురించి మాట్లాడని కవిత అధికారం పోయిన తర్వాత ఉద్యమ కారుల కోసం తన స్వార్ధ ప్రయోజనాల కోసం మొసలి కన్నీరు కారుస్తూ మళ్ళీ ఉద్యమ కారులను మోసం చేయటానికి ప్రయత్నం చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కారులు కవిత మోస పూరిత కుట్రలను అర్ధం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన ఆస్తిలో 10 శాతం ఉద్యమ కారుల కోసం ఖర్చు చేయాలని తెలియ చేశారు.

# ధన్వంతరి బాధితులు ఆందోళన పడొద్దు



హిమైత్ నగర్, మేజర్ న్యూస్ : ధన్వంతరి ఫౌండేషన్ మోసాలపై హైకోర్టు ఇన్వెస్టర్లకు అనుకూలంగా తీర్పు వెలువడే అవకాశం ఉన్నందున ఆందోళన చెందవద్దని ధన్వంతరి విక్టిమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ పేర్కొన్నారు. గురువారం బాధితులు (ఇన్వెస్టర్స్) రమణమూర్తి, పద్మజ, రవికుమార్, రాఘవశర్మలతో కలిసి హైదర్గూడా ఎన్ఎస్-ఎస్ భవనంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కోర్టు తీర్పు వెలువడే సమయంలో కేసును గత కొంతకాలంగా పరిశీలిస్తున్న సిసిఎస్ కు చెందిన డీఎస్పీ శ్వేతా రెడ్డి, ఎసిపి ఎల్ ఆదినారాయణలు ట్రాన్స్ఫర్ కావడం బాధాకరమన్నారు. కేసుపై వీరు ఇన్వెస్టర్ల తరపున కోర్టుకు సమగ్ర వివరాలు అందజేసినట్లు తెలిపారు. ఈ విషయమై డీఎస్పీకి బాధితుల తరపున వాట్సాప్ మెసేజ్ పెట్టగా , ఇన్వెస్టర్లు భయపడవద్దని న్యాయం జరుగుతున్నట్లుగా రిప్లై ఇచ్చినట్లు చెప్పారు. కోర్టు తీర్పుతో కమలాకర్ శర్మ ఆస్తులను జప్తు చేసి బాధితులకు చెల్లించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సూచించారు. కనుక దాదాపు రూ. 4 వేలకు పైగా ఉన్న ఇన్వెస్టర్లు ఆత్మహత్యలకు, ఆందోళనకు లోను కావలసిన అవసరం లేదని గిరి ప్రసాద్ శర్మ స్పష్టం చేశారు.

# పాలియేటివ్ కేర్‌లో నర్సింగ్ వ్యవస్థ సాధికారతపై అంతర్జాతీయ వర్క్‌షాప్



హైదరాబాద్: ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాలియేటివ్ కేర్ 33వ వార్షిక అంతర్జాతీయ సమావేశాలు ఈరోజు హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఢ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. "ఎల్నెక్, బియాండ్" అనే శీర్షికతో నిర్వహించిన ఈ ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లో పాలియేటివ్ కేర్ రంగంలో నర్సింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం మరియు గ్లోబల్ లీడర్‌షిప్‌ను పెంపొందించడంపై నిపుణులు చర్చించారు. సీఈఓ డా. కె. కృష్ణయ్య మాట్లాడుతూ పాలియేటివ్ కేర్ అనేది కేవలం వైద్య సేవ మాత్రమే కాదని, అది ఒక కరుణతో కూడిన తత్వశాస్త్రమని పేర్కొన్నారు. డా. టి. సుబ్రహ్మణ్యేశ్వర రావు (మెడికల్ డైరెక్టర్): అంకాలజీ మరియు పాలియేటివ్ కేర్ ఏకీకరణ ద్వారా రోగులకు చికిత్సతో పాటు భావోద్వేగ మద్దతు, గౌరవం మరియు సౌకర్యం లభిస్తాయని వివరించారు. డా. సెంథిల్ జె. రాజప్ప, మెడికల్ ఆంకాలజీ: ఆసుపత్రిలో ఇది వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగమని, ఇక్కడి వైద్యులు సాటిలేని సానుభూతిని ప్రదర్శిస్తారని కొనియాడారు. డా. ఫ్రాంక్ ఫెరిస్ : బసవతారకం ఆసుపత్రి దేశంలోనే అత్యుత్తమమైనదని, ఇక్కడి విభాగాల మధ్య ఉన్న సమన్వయం రోగులకు మెరుగైన ఫలితాలను అందిస్తుందని ప్రశంసించారు. హైదరాబాద్‌లోని స్పార్ష్ హాస్పిస్, సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు, భారతదేశంలో పాలియేటివ్ కేర్ విద్యను తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి దేశ విదేశీ నిపుణులను ఒకే వేదికపైకి తెచ్చింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఉన్నతాధికారులు డా. ఫణి కోటేశ్వర రావు, డా. కల్పనా రఘునాథ్, డా. ప్రణీత్ సువ్వరి, పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



దేశ వ్యాప్త సమ్మె ర్యాలీ లో పాల్గొన్న వివిధ కార్మిక సంఘాల నేతలు :
**ముషీరాబాద్ా మేజర్ న్యూస్**



దేశవ్యాప్త కార్మిక సమ్మె లో పాల్గొన్న ఐ ఎన్ టీ యూ సీ – నేతలు :
**ముషీరాబాద్ా మేజర్ న్యూస్**




కార్మికుల సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న బీ ఆర్ టీ యూ – నేతలు
**:/ముషీరాబాద్ా మేజర్ న్యూస్**

# కనుల పండువగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుక

## ఆకట్టుకున్న విధ్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు





వనస్థలిపరం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకను సింఫొనీ ( స్వర సమ్మేళనం ) పేరిట సికింద్రాబాద్ హరిహర కళాభవన్ నందు కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ డైరెక్టర్స్ కె. శ్రీ కాంత్‌రెడ్డి, కె. రూపారెడ్డి, కె.కౌశిక్‌రెడ్డి, బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఈపోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యతో పాటు, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మ విశ్వాసం, సృజనాత్మకత, సామాజిక బాధ్యత, తదితర విలువలతో కూడిన విద్యను తమ విద్యా సంస్థలు విధ్యార్థులకు అందిస్తాయన్నారు. దీనికి తల్లిదండ్రులు కూడా తమ పూర్తి సహకారం అందించాలని అపుడే బాలల భవిష్యత్తు బంగారు మయం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విధ్యార్థులు ప్రదర్శించిన అనేక సాంస్కృతిక నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ ప్రాంతీయ కార్యాలయ బృందం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విధ్యార్థినీ, విధ్యార్థులు వారి తల్లిదండ్రులు, బంధువులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకుల కరతాళ ధ్వనుల తో పాఠశాల వార్షికోత్సవ వేడుక సంబరాలు అంబరాన్నంటాయి.

# సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి : కాలనీ అధ్యక్షుడు సుబ్బారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటి రోడ్ నంబర్ 4, 6లో కొన సాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాలనీ అధ్యక్షుడు సుబ్బారావు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతా ప్రమాణాలను ఆయన సమీక్షించారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ, సీసీ రోడ్లు పూర్తయిన అనంతరం డ్రైనేజ్ పైప్‌లైన్‌లకు అనుమతులు లభించకపోవచ్చని తెలిపారు. అందువల్ల ప్లాట్ హోల్డర్లు, భవన యజమానులు ముందుగానే డ్రైనేజ్ పైప్‌లైన్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# దాసాంజనేయ స్వామి దేవాలయం 9వ వార్షికోత్సవం ఘనంగా





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కొత్తపేట్ డివిజన్ పరిధిలోని నాగేశ్వర నగర్ కాలనీ, రోడ్ నెంబర్ 6లో ఉన్న దాసాంజనేయ స్వామి దేవాలయంలో 9వ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తుల సందడి మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమైన కార్యక్రమాలు సాయంత్రం వరకు భక్తి గీతాల మధ్య కొనసాగాయి. వేడుకలలో భాగంగా సుదర్శన హోమం, మన్యుసూక్త హోమం నిర్వహించగా, అనంతరం విశేష అభిషేకాలు, శిఖరాభిషేకం వైభవంగా జరిగాయి. రెండో రోజు ఘనంగా అన్నదాన కార్యక్రమం చేపట్టి వందలాది మంది భక్తులకు ప్రసాద విందు అందించారు. సాయంత్రం కాలనీ పురవీధుల్లో స్వామివారి పల్లకి ఊరేగింపు నిర్వహించగా భక్తులు భక్తి నినాదాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఆలయ వార్షికోత్సవాలను ఇదే విధంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించడం తమకు ఆనందకరమని పేర్కొన్నారు. కాలనీ వాసులంతా ఐక్యమత్యంతో వేడుకల్లో పాల్గొనడం విశేషమని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంకతి శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు జుట్టుకొండ సతీష్, కార్యదర్శి గారెపల్లి రమేష్, కోశాధికారి పుట్ట రవీందర్ రెడ్డి, ఆలయ అర్చకులు శ్రీనికేతాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు, మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. దాసాంజనేయ స్వామి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# ఘనంగా మల్‌రెడ్డి రాంరెడ్డి జన్మదిన వేడుకలు

- పేదలకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ
- సమాజ సేవ ప్రతి ఒక్కరి ధర్మం : మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం చైతన్యపురిలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తె లిపారు. రైల్వే అడ్వైజరీ కమిటి సభ్యులు కెవి రమేష్ రాజు ఆధ్వర్యంలో పేదలకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంతో అనుసంధానం చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటి చెప్పారు. సమాజ సేవ ప్రతి ఒక్కరి ధర్మం అని ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తమ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

## కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో

# సైబరాబాద్ కమిషనరేట్ స్థాపన దినోత్సవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ స్థాపన దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం తిమ్మప్ప మాట్లాడుతూ, "క్రమశిక్షణ, నిష్పక్షపాతత్వం ప్రజల నమ్మకమే పోలీస్ శాఖ బలం" అని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ప్రతి పోలీస్ అధికారి అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సత్యనారాయణ, ఫిలిప్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్:వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ తరఫున టికెట్ ఇచ్చి కార్పొరేటర్‌గా గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు మాధవరం రోజా దేవి రంగారావు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి శాసనసభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాధవరం కృష్ణారావు ఆమెతో పాటు ఉన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన రోజా దేవి రంగారావు, గత ఐదు సంవత్సరాల కాలంలో డివిజన్ అభివృద్ధికి తోడ్పడిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో నిబద్ధతతో కొనసాగుతానని పేర్కొన్నారు.

# కేపీహెచ్‌బి కాలనీలో ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపీహెచ్బీ కాలనీ 5వ ఫేస్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, జనసైనికులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
ప్రేమ కుమార్‌ను జనసైనికులు, వీర మహిళలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కాలనీవాసులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాలు, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, ఫోన్ ద్వారా, ప్రత్యక్షంగా, పరోక్షంగా మరియు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో గ్రీన్ వేస్ట్ క్లియర్

## కాలనీ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత," : డీసీ చాముండేశ్వరి




కూకట్‌పల్లి, మేజర్ న్యూస్ : "కాలనీ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత," అని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలోని నాగార్జున గృహాలు, వివేకానంద నగర్, భాగ్యనగర్ తదితర కాలనీలలో పేరుకుపోయిన పచ్చని వ్యర్థాలను జిహెచ్ఎంసి సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఎత్తివేశారు. చెట్ల కొమ్మలు, తోటల అవశేషాలు, ఆకులు వంటి గ్రీన్ వేస్ట్‌ను యంత్రాలు, మానవ శక్తి సహాయంతో తొలగించి వీధులను శుభ్రపరిచారు. పరిశుభ్రత కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించిన డీసీ చాముండేశ్వరి మాట్లాడుతూ, "పౌరులు గ్రీన్ వేస్ట్‌ను సాధారణ చెత్తతో కలపకుండా వేరుగా నిల్వ చేయాలి. సిబ్బందికి అందజేయడంలో సహకరించాలి," అని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల కృషిని ఆమె అభినందించారు. స్థానికులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, గ్రీన్ వేస్ట్ నిర్వహణపై నిరంతర చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. వ్యర్థాల వర్గీకరణ, సమయానికి సేకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ పరిశుభ్రత డ్రైవ్‌తో కాలనీల్లో రాకపోకలకు ఇబ్బందిగా మారిన వ్యర్థాలు తొలగిపోవడంతో నివాసితులు ఉపశమనం పొందారు. ఇలాంటి కార్యక్రమాలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు రాజీలేని పోరాటాలు చేస్తామని అఖిలభారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (ఆటో విభాగం) రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కేకేసి చైర్మన్ కౌశల్ సామీర్ సూచనలతో గురువారం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ లో ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ రక్తాన్ని దారపోసి అనేక త్యాగాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కుదించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందనితెలిపారు. ఈ 4 లేబర్ కోడ్లను రద్దు చేసేంత వరకు తమ ఉద్యమాలు కొనసాగుతునే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేకేసి నేతలు బి. సత్యనారాయణ గౌడ్, మహమ్మద్ ఫరూక్, బాల కోటి, నాగరాజు, సయ్యద్ అలీ, షేక్ రఫీక్, జిలాని తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



మియాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఎం. ఆదిమూర్తి తెలిపారు. గురువారం మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఎం. ఆదిమూర్తి ఆధ్వర్యంలో మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆర్. విద్యాసాగర్ రెడ్డి, ఎస్ఐ గాల్వ రాములు, ఏఎస్ఐ మల్లయ్య, సిబ్బంది ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను గుర్తించి ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హెల్మెట్‌లు ధరించిన ద్విచక్ర వాహనదారులు, సరైన నంబర్ ప్లేట్లు, రియర్ వ్యూ మిర్రర్లు కలిగిన వాహనాలు, సీటుబెల్టులు వాడుతున్న వారిని పోలీసులు ఆపి అభినందించారు. అలాగే సరైన యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లను కూడా ప్రశంసించారు. ట్రాఫిక్ నియమాలు బాధ్యతాయుతంగా పాటిస్తున్న వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి ఏసీపీ అభినందనలు తెలిపారు. రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం, నియమాలను స్వచ్ఛందంగా పాటించే పౌరులను ప్రోత్సహించడం ద్వారా సురక్షిత రవాణా సంస్కృతిని పెంపొందించడం లక్ష్యమని ఏసీపీ పేర్కొన్నారు.

# గౌతంనగర్ డివిజన్‌లో ఇకనైనా సమస్యలు పరిష్కరించండి

### ఠాగూర్ అరుణ్ సింగ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగ ర్ డివిజన్ పరిధిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఇకనైనా సత్వర చర్యలు తీసుకోవాలని జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ఠాగూర్ అరుణ్ సింగ్ కోరారు. గురువారం గౌతం నగర్ లోని ఆయన కార్యాలయంలో అరుణ్ సింగ్ మాట్లాడుతూ...దశాబ్దాల కాలంగా నెలకున్న సమస్యలు నేటికీ పరిష్కా రం కాలేదని విమర్శించారు. ముఖ్యంగాగౌతం నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యుబి సమస్య అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. అలాగే మల్లికార్జున్ నగర్ లో యుఎల్ సి సమస్యతోపాటు జయగిరి లక్ష్మీనరసింహా స్వామి నగర్ లో భూ క్రమబద్ధీకరణ వంటి సమస్యలను పరిష్కారంలో ఘోరంగా విఫలమైనారని ఆయన విమర్శించారు. గౌతం నగర్ డివిజన్ పరిధిలో అనేక బస్తీలలో, కాలనీలలో నేటికీ డ్రైనేజీ, రోడ్లు ముఖ్యంగా అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంతో పాటు పలు ప్రాంతాలలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాద కరంగా మారినా పరిష్కరించే నాథుడే లేడని ఆయన ధ్వజమెత్తారు. విద్యుత్ ట్రాన్స్ ఫా ర్మర్లు ఫెన్సింగ్ (రక్షణ వలయాలు) ఏర్పాటు చేయలేదని, వీటి ఎత్తు తక్కువగా ఉండి, రోడ్డు పక్కనే తీగలు వేలాడుతుండటం వల్ల నిత్యం రాకపోకలు సాగించే పాదాచారులతో పాటు వాహనదారులు ప్రమాదాలకు గుర య్యే అవకాశం ఉందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. ఏళ్ళ తరబడి సమస్యలున్నా పట్టించుకునే నాథుడే లేడని, అందుకోసమే వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికలలో తాను కార్పొరేటర్ గా బరిలో ఉంటానని, తనను ఆశీర్వదించి గౌతంనగర్ డివిజన్ ప్రజలు గెలిపించాలని అభ్యర్థించారు. తనను గెలపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గౌతంనగర్ డివిజన్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ఠాగూర్ అరుణ్ సింగ్ కోరారు




# సైబరాబాద్ తొలి కమిషనర్ సృజన ఐఏఎస్‌కు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుభాకాంక్షలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ గురువారం మాదాపూర్‌లోని సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,డ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , భాస్కర్,కృష్ణారెడ్డి లతో మర్యాదపూర్వకంగా కలిసి కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయడం, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం, రోడ్డు మరమ్మత్తులు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. దీనిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన ఐఏఎస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## మరింత ఉన్నత పదవులు పొందాలి : మాజీ మంత్రి కేటీఆర్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ మేడ్చల్‌జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసుద్దీన్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) మర్యాదపూర్వకంగా కలిశారు. అల్లాపూర్ డివిజన్‌లో వరుసగా రెండు సార్లు కార్పొరేటర్‌గా విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మీ డివిజన్‌లో ప్రజలకు చేసిన సేవ ఎంతో అద్భుతమైనదని, రెండు పదవీకాలల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని అభినందించారు. అలాగే రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత పదవులను పొందాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సమ్మెలో భాగంగా ఆటోనగర్‌లో కార్మికుల భారీ ర్యాలీ

● పాల్గొన్న చెరుపల్లి సీతారాములు, సిఐటియు నాయకులు ● ఆదాని, అంబానీల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తుంది ● కార్మికుల హక్కులను కాలరేసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి ● మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశ వ్యాప్తసమ్మెలో భాగంగా ఆటోనగర్‌లో వరుణ్‌మోటార్స్, టాటా మోటార్స్, అశోక్‌లేలాండ్, మహేంద్ర మోటార్స్, ఎస్ఆర్ఎంటి, ఐచర్, టిసిఐ, ఐలా, హమాలీ కార్మికులతోకలిసి సిఐటియునాయకులు భారీ ర్యాలీ నిర్వహించి బంద్‌ను సంపూర్ణం చేశారు.

సిఐటియు హయత్‌నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సభలో మాజీ ఎమ్మెల్సీ సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం కొట్లాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్లు అమలు జరిగితే సాధించుకున్న 8 గంటల పని విధానం పోయి, 12 గంటల పని విధానం వస్తుందని, కార్మికులు వెట్టి చాకిరీ చేసే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చి దీనికి నిధుల కోత పెట్టి వ్యవసాయ కార్మికులకు పని లేకుండా చేస్తున్నారని, ప్రభుత్వం ఆదాని, అంబానీల కోసమే పని చేస్తుందని కేంద్ర ప్రభుత్వం తీరుపై చెరుపల్లి మండి పడ్డారు. ట్రంప్ పెట్టిన ఆంక్షలకు ఒప్పుకొని దేశ ప్రజలకు నష్టం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డిడ, ట్రాన్స్‌పోర్ట్ రంగం జిల్లా అధ్యక్షుడు ముషం నరహరి, సిఐటియు నాయకులు నక్క అంజయ్య, బూరెళ్ల భాస్కర్, కొత్త గణేష్‌గౌడ్, నోముల సుదర్శన్, రాసూరి బిక్షపతి, చిట్యాల నర్సిరెడ్డి, చిట్యాల జనార్దన్‌రెడ్డి, మద్దెల కృష్ణ, సుందర్‌రావు, సుధీర్, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న విధ్యార్థుల నృత్య ప్రదర్శనలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ చైదన్య పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిహెచ్‌ఎమ్‌సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తాజా మాజీ కార్పోరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి పాల్గొని భావితరాలకు విధ్యార్థులే మార్గదర్శకులన్నారు. ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తు ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. శ్రీ చైతన్య ఎ.జి.ఎమ్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోను ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను మేల్కోల్పడం లో శ్రీ చైతన్య విద్యా సంస్థలు ఎపుడు ముందు వరుసలో ఉంటాయన్నారు. విధ్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విధ్యార్థుల ఆత్మ విశ్వాసం కృషి, క్రమశిక్షణ స్పష్టంగా కనిపించాయి. పాఠశాల నిర్వహణ బృంం సక్రమ ప్రణాళికతో కార్యక్రమాన్ని అధ్భుతంగా నిర్వహించి అందరి ప్రశంసలను అందుకుంది. ఇలాంటి సమిష్టి సహకారంతో శ్రీ చైతన్య పాఠశాల మరెన్నో విజయాలను సాధించాలని ఆశిస్తూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి పాఠశాల మేనేజ్‌మెంట్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అనపమ, జోనల్ కో ఆర్డినేటర్ రఘువంశీ, పుల్లారావు, ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ పరిమళ, కామేశ్వరి, డీన్ రత్నం, సి బ్యాచ్ ఇన్‌చార్జ్ హిమబిందు, ఏఓ ఆనంద్, వివిధ బ్రాంచ్‌ల పి.ఇ.టి లు, ఉపాద్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.




# కూకట్‌పల్లిలో 'ది పార్క్ అరేబియన్ మండి' ప్రారంభం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్బీ డివిజన్ 6వ ఫేజ్, నెక్సస్ మాల్ లైన్‌లో 'ది పార్క్ అరేబియన్ మండి' రెస్టారెంట్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, వ్యాపార సంస్థలు ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడటంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్ రావు, జూపల్లి సత్యనారాయణతో పాటు అభిలాష్ రావు, తిరుపతి రావు, నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## మూడు రోజుల్లోనే నడకలోకి... అరుదైన శస్త్రచికిత్సతో 51 ఏళ్ల రోగికి కొత్త జీవితం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రి గడప తట్టిన తాండూరుకు చెందిన 51 ఏళ్ల రోగికి కూకట్‌పల్లి కేపీహెచ్బీ కాలనీలోని ఆర్కే లండన్ కొలోరెక్టల్ ౘ గ్యాస్ట్రో సెంటర్‌లో వైద్యులు ఆశాజనక పరిణామం అందించారు. పరీక్షల్లో చిన్న పేగు మడతపడినట్లు గుర్తించిన వైద్య బృందం తక్షణమే శస్త్రచికిత్స చేపట్టింది. అత్యంత క్లిష్టంగా భావించే ఈ సమస్యకు డాక్టర్ రామకృష్ణారావు నేతృత్వంలోని బృందం ప్రత్యేక పద్ధతిలో ఆపరేషన్ నిర్వహించింది. చికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకుని, కొద్ది రోజుల్లోనే సాధారణ కార్యకలాపాల వైపు అడుగులు వేస్తుండటం కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపింది. "రోగి ఆసుపత్రికి వచ్చిన క్షణం నుంచి భయం తొలగించే భరోసా ఇవ్వడం మా బాధ్యత. ఆ నమ్మకం చికిత్సను సులభతరం చేస్తుంది," అని డాక్టర్ రామకృష్ణారావు తెలిపారు. రోగి కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సమయానికి అందించిన చికిత్సే ఈ సానుకూల ఫలితానికి కారణమని పేర్కొన్నారు.

## కేపీహెచ్‌బి కాలనీలో నాట్య కళాశాలలకు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రోత్సాహం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కేపీహెచ్బీ కాలనీ ఎంఐజి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం స్థానిక నాట్య కళాశాలలను సన్మానించింది. అసోసియేషన్ అధ్యక్షుడు జి. తిరుపతిరావు, కార్యదర్శి సమయం నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భరతనాట్యం, కూచి పూడి, కథాకళి నృత్యాలను బోధిస్తున్న గురువులను గుర్తిస్తూ మొమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడు తూ, చిన్నారులు చదువు, క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని సూచించారు. నాట్య విద్య ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. రానున్న సమ్మర్ హాలిడేస్ సందర్భంగా పిల్లలను భరతనాట్యం, కూచిపూడి డాన్స్ క్లాసులు, పెయింటింగ్, స్పోర్ట్స్ సమ్మర్ క్యాంపుల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. చదువు అనంతరం పిల్లలు టీవీ, మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా సృజనాత్మక, సాంస్కృతిక కార్యకలాపాల్లో పాల్గొనేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సమ్మర్ క్యాంపుల్లో పిల్లలకు తమ ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకునే అవకాశముంటుందని అసోసియేషన్ పేర్కొంది.

## కూకట్‌పల్లిలో సైబరాబాద్ కమిషనరేట్ స్థాపన దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ స్థాపన దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి. సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో ఏసీపీ నరేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ, సైబరాబాద్ కమిషనరేట్ ఏర్పాటైనప్పటి నుంచి శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో పోలీస్ శాఖ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. పోలీస్ ఇన్స్పెక్టర్ కె.వి. సుబ్బారావు మాట్లాడుతూ, కార్యక్రమానికి విచ్చేసిన ఏసీపీ నరేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ కె.వి. సుబ్బారావులను శాలువాలతో సన్మానించారు.



సంధ్యా సరాగాల పల్లవి:ఇది మల్లెల వేళయని – శీర్షికన సినీ సంగీత విభావరి జరిగింది. వేడుకలో సన్మాన గ్రహీత గాయని అనురాధ. ఆర్గనైజర్ భాగ్య లక్ష్మి. సిటీ సివిల్ కోర్ట్స్ సూపరిండెంట్ అంజనీ కుమారి రమణా రెడ్డి శారదా వినయ్ కుమార్ శ్రీనివాస్ – కల్యాణి ఆత్మీయ అతిథులుగస్ హాజరయ్యారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి ఘంటసాల స్ఫూర్తి తో ఈ వేడుక జరిగింది. కామేశ్వరి సరస్వతి స్వాతి రాజ్య లక్ష్మి సరోజా మధు నాగేందర్ అనిల్ కుమార్ జవహర్ బాబు శ్రీనివాస్ – పాటలు పాడారు. ఉదయ్ కుమార్ సాంకేతిక సహకారం అందించారు

**: ముసీరాబాద్ మేజర్ న్యూస్**